


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 9 జూన్ 2025 పేజీలు 8


# వాకిటి శ్రీహరికి వరించిన మంత్రి పదవి



- పదవి ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే.
- హామి నిలబెట్టుకున్న సిఎం రేవంత్ రెడ్డి
- మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర క్యాబినేట్‌లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఈ స్థానం లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నిలక ప్రచారంలో భాగంగా ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడంతో శ్రీహరికి మంత్రి పదవి వరించింది. బిసి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన శ్రీహరికి రాష్ట్ర మంత్రిగా పదవి దక్కడంతో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బిసి సంఘాలు, ముదిరాజ్ కులస్తులు సంబరాలు చేసుకుంటున్నారు. ముదిరాజు కులానికి చెందిన శ్రీహరి రాష్ట్రంలోను అధికార కాంగ్రెస్ పార్టీలో ఒకే ఒక్క ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో సియం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ గెలిస్తే శ్రీహరికి ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి మంత్రి పదవి కట్టబెడతాను అని హామి ఇచ్చారు. ఈ కల నేడు ఫలించి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి రాష్ట్రమంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు రెండవ మంత్రిగా వాటిక శ్రీహరి ఉన్నారు. శ్రీహరికి శాఖల కెటాయింపుపై స్పష్టత రాలేదు. ఇదిలా ఉండగా మక్తల్ నియోజకవర్గంలో సర్పంచ్‌గా, జడ్‌పిటిసిగా పనిచేసిన అనుభవం ఉన్న ఆయనకు నియోజకవర్గంలో బాగా పట్టు ఉంది. ఆపద్భాంధవుడిగా, అందరివాడిగా మంచి పేరు సంపాదించుకున్న ఆయన కాంగ్రెస్ పార్టీలో కూడా అనేక సంవత్సరాలు పనిచేసి పార్టీకి కూడా సేవలందించారు. మొత్తంపైన శ్రీహరికి మంత్రి పదవి రావడం పట్ల నారాయణపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

- మంత్రికి శాలువాతో ఘనంగా సన్మానం



మహబూబ్ నగర్, మేజర్ న్యూస్: నూతన రాష్ట్ర మంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని హైదరాబాదులోని ఆయన నివాసంలో డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించి స్వీటు తినిపించారు.. ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరారు. జిల్లా అభివృద్ధి కోసం అధిక నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి...

- పంచాయతీ సర్పంచ్ నుండి రాష్ట్ర మంత్రి దాకా వాకిటి శ్రీహరి ప్రస్థానం...
- మొదటి సారే ఎమ్మెల్యేగా మంత్రిగా



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ వాకిటి శ్రీహరి మొదటిసారి అసెంబ్లీ లో అడుగు పెట్టిన ఏడాదిన్నరకే రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామపంచాయతీ నుండి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి అసెంబ్లీ వరకు చేరుకుని మంత్రి అయ్యారు.ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుండి వచ్చిన ఆయన అన్నీ తొలి ప్రయత్నం లోనే విజయాలను అందుకున్నారు. 2023 డిసెంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తొలి ప్రయత్నం లోనే విజయం సాధించిన వాకిటి శ్రీహరి ఏడాదిన్నర వ్యవదిలో రాష్ట్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు.

2లో

## నూతన మంత్రిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, మక్తల్ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ని, ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని మంత్రి ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, ముకుందం రమేష్ పాల్గొన్నారు.



## వాకిటి శ్రీహరికి మంత్రి పదవితో ముదిరాజులు బైక్ ర్యాలీ నిర్వహించి బాణాసంచి పేల్చి సంబరాలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తాలో వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రావడంతో ధరూర్ మండల కేంద్రంలో ముదిరాజులు బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు బాణాసంచా కాల్చి స్వీట్స్ తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ధరూర్ గ్రామ ముదిరాజు అధ్యక్షులు తెలుగు వీరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ముదిరాజ్ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ముదిరాజ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు,భవిష్యత్తులో కూడా ముదిరాజులకు సముచితమైన స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకిటి నరసింహులు పెద్ద తిమ్మప్ప తెలుగు ఎల్లప్ప పరుష రాముడు ప్రవీణ్ వాకిటి పెద్ద గోవిందు ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కియో జాతీయ పోటీలకు సాయివర్షిణి
## - ఈనెల 12 నుంచి 15 వరకు డెహ్రాడూన్ లో పోటీలు




**పాలమూరు మేజర్ న్యూస్:** ఉత్తరాఖండ్ రాష్ట్రం డేహ్రాడూన్ లో ఈనెల 12 నుంచి 15 వరకు జరిగే 4వ కరాటే ఇండియా ఆర్గనైజేషన్ (కియో) జాతీయస్థాయి కరాటే చాంపియన్ షిప్ లో జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డు ఇండియా విద్యార్థి సాయివర్షిణీ పాల్గొంటున్నట్లు జీకే మాస్టర్ పట్టణ ఉపాధ్యక్షులు, సీనియర్ కరాటే మాస్టర్ నవీన్ కుమార్ ఆదివారం తెలిపారు. గతంలో ఎల్ బి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి కియో కరాటే పోటీల్లో సాయివర్షిణీ -30 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సాయి వర్షిణిని జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ జి.కృష్ణయ్య, కరాటే మాస్టర్ నవీన్ కుమార్ అభినందించారు. జాతీయస్థాయిలో పతకం సాదించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మాట ఇచ్చి నిలుపుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



**మరికల్ మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నారాయణపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మక్తల్ ఎమ్మెల్యే గా ఉన్న వాకిటి శ్రీహరికి మంత్రిగా అవకాశం కల్పిస్తామని ఆరోజు బహిరంగ సభలో ప్రకటించి నేడు మాట నిలుపుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా మాట నిలుపుకున్న మా ముఖ్యమంత్రి బీసీ సామాజిక వర్గానికి వెన్నుదన్నుగా ఉన్నాడు కాబట్టి రేపు భవిష్యత్తులో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి సామాజిక వర్గం మొత్తం కాంగ్రెస్ పార్టీకి వెన్ను దండుగ ఉంటూ కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషిస్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎస్ సూర్య మోహన్ రెడ్డి తెలిపారు.

# రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి...

(మొదటిపేజీ తరువాయి)

వాకిటి శ్రీహరి రాజకీయ ప్రస్థానంపై ప్రత్యేక కథనం .........

నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలోని నేతాజీ నగర్ కు చెందిన వాకిటి శ్రీహరి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుండి ఎమ్మెల్యే మంత్రి స్థాయికి ఎదగడం విశేషం. సామాన్య మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టి ప్రతిసారి విజయాన్ని సొంతం చేసుకుంటూ ప్రజల మన్ననలు పొందుతూ వచ్చారు. అదే ప్రయత్నంలో తొలిసారే ఎమ్మెల్యేగా గెలుపొంది రికార్డు సృష్టించారు .తల్లి రాములమ్మ స్టాఫ్ నర్స్ గా పనిచేసి స్థానికంగా వేలాదిమంది నిరుపేద మహిళలకు కాన్పులు చేసి రాములమ్మ సిస్టర్ గా ఎంతో ప్రఖ్యాతిగాంచారు .ఏ మారుమూలనైనా మహిళ పురటి నొప్పులతో బాధపడిందంటే అక్కడ రాములమ్మ సిస్టర్ ఉండాల్సిందే అంతటి స్థాయిలో తన సేవలను అందించారు. తండ్రి వాకిటి నరసింహులు (పహిల్వాన్) వ్యవసాయం చేస్తూ చన్నపాటి గుత్తేదార్. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు కలిగిన వాకిటి శ్రీహరి డిగ్రీ దాకా తన విద్యభ్యాసం కొనసాగించారు. అనంతరం 1996 లో రాజకీయ ప్రవేశం చేసి 1996 నుండి 2001 వరకు మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2001లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొదటిసారి మక్తల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసి పాలమూరు ఉమ్మడి జిల్లాలోని అత్యధిక భారీ మెజారిటీతో గెలుపొంది రికార్డు సృష్టించారు .అదే సమయంలో ఆయన డిసిసి ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. 2006- 2011 ప్రాంతంలో ఆయన సతీమణి వాకిటి లలితా శ్రీహరి మండల పరిధిలోని దాసరి దొడ్డి నుండి ఎంపిటిసి సభ్యురాలుగా ఎంపికయ్యారు .అదే సమయంలో 2006 నుండి 2012 వరకు ఆయన సోదరుడు వాకిటి శేషగిరి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడుగా ఎన్నికై ఉపసర్పంచిగా ఎంపికయ్యారు. యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పని చేశారు.



2014 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మక్తల్ నుండి జడ్పిటిసిగా పోటీ చేసి తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ భారీ మెజారిటీ సాధించి రికార్డు సృష్టించారు. 2014 నుండి 18 వరకు ఉమ్మడి పాలమూరు జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ గా పనిచేశారు. అదే సమయంలో డిసిసి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. అదేవిధంగా కృష్ణాజిల్లాల పరిరక్షణ సమితి సభ్యుడిగా మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, అప్పటి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో కలిసి పని చేశారు. 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించారు. అయితే కాంగ్రెస్ తెదేపా పొత్తులో భాగంగా మక్తల్ స్థానాన్ని తెదేపాకు కేటాయించడంతో పోటీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నారు. అయినా పార్టీని నమ్ముకుని గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న ఆయనకు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం మక్తల్ అభ్యర్థిగా టికెట్ ఖరారు చేసింది. ఎమ్మెల్యే టికెట్ కోసం వాకిటి శ్రీహరితో పాటు పోటీపడిన మరో ఏడుగురు సైతం వాకిటి శ్రీహరి గెలుపు కోసం పనిచేశారు. అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం కలిగిన వాకిటి శ్రీహరి ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతు చూరగొని రెండుసార్లు వరుసగా మొత్తం మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మధ్యలో ఒకసారి ఓటమి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి పై 17 525 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టారు. సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన వాకిటి శ్రీహరి నియోజకవర్గంలో సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండడం మంత్రి గా బాధ్యతలు చేపట్టడంతో రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి కలిసి వచ్చే అవకాశంగా చెప్పవచ్చు.

గత పదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రి కావడంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే అవకాశం ఉందని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**వాకిటి శ్రీహరి కుటుంబ నేపథ్యం......**

మక్తల్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కుటుంబం సామాన్య మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం. తండ్రి వాకిటి నరసింహులు (పహిల్వాన్) వ్యవసాయం తో పాటు చిన్నపాటి గుత్తేదారుగా పనిచేశారు. తల్లి వాకిటి రాములమ్మ స్టాఫ్ నర్స్ గా పనిచేసి ఈ ప్రాంతంలో నిరుపేద మహిళల కాన్పులు చేసి ప్రజల మన్ననలు పొందారు. పదవి విరమణ పొంది 20 ఏళ్లు దాటినప్పటికీ ఆమె ఇప్పటికీ ప్రజల నోట్లో నానుతున్నారంటే అతిశయోక్తి కాదు. వాకిటి శ్రీహరితో పాటు తమ్ముడు వాకిటి శేషగిరి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. మక్తల్ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా పని చేశారు. శేషగిరి సతీమణి వాకిటి రాధిక శేషగిరి మక్తల్ మున్సిపల్ కౌన్సిలర్ గా మున్సిపల్ ఫోర్ లీడర్ గా పనిచేశిరు. నలుగురు సోదరీమణులు ఉన్నారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి ఇద్దరు కుమారులు పెద్దబాబు అచ్యుత్ రామ్ రాజు జాతీయ స్థాయి క్రికెటర్, రెండో బాబు అమిత్ సాయిరాజ్. మంత్రి వాకిటి శ్రీహరి కూడా మంచి క్రికెటర్. బ్యాటింగ్, బౌలింగ్లో ఆయనది అందె వేసిన చేయిగా స్థానికంగా మంచి గుర్తింపు ఉంది.

# ధర్మాపూర్ లో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ గ్రామంలో ఆదివారం మృగశిర కార్తి సందర్భంగా గ్రామంలో బహుజనుల ఆశాజ్యోతి పేదల పెన్నిధి పండుగ సాయన్నకు నివాళులర్పించి తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు బోల యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలు అధిక స్థానాలలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ యువత క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ రూరల్ మండల అధ్యక్షుడు టుపాకుల చంద్రుడు మాట్లాడుతూ మనం ఐకమత్యంతో కలిసిమెలిసి ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవొచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజులను బీసీ- డీ నుండి బీసీ- ఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబ్ నగర్ రూరల్ మండల ప్రచార కార్యదర్శి కోడూరు వెంకట్ రాములు, గ్రామ అధ్యక్షులు పసుల మాధవులు , ఆలూరి ఆంజనేయులు, గూడెం కృష్ణయ్య, బండ్రవల్లి తిరుపతయ్య, పసుల నరేందర్, పోలీస్ కుమారస్వామి, పసుల శేఖర్, పసుల నర్సింలు, చింతకాయల వెంకట్ రాములు, బక్కి వెంకట్ రాములు, వాకిటి జంగయ్య, వాకిటి శేఖర్, గూరకొండ రాజు, గూరకొండ తిరుపతయ్య, చింతకాయల లోకేష్ , టుపాకుల శేఖర్, బక్కి యాదయ్య, టుపాకుల సురేందర్, బండ్రవల్లి నరసింహులు, బక్కి వరకుమార్, వాకిటి దయాకర్, పోలీస్ శివ శంకర్, టుపాకుల బాలు, బక్కి శేఖర్, బక్కి అశోక్, చింతకాయల గణేష్, టుపాకుల రాము, కోడూరు శివానంద్ పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో సిపిఐ పార్టీని బలోపేతం చేయాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గ్రామస్థాయిలో సిపిఐ పార్టీని బలోపేతం చేసి పోరాటంతోనే సమస్యల పరిష్కారం అవుతాయని అందుకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు పిలుపునిచ్చారు ఆదివారం మండల పరిధిలోని పోలికిపహాడ్ గ్రామంలో సిపిఐ గ్రామ సభ్యుల సమావేశం జై చంద్రయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటం లేకుండా పేదల కష్టాలు తీరవన్నారు భారత దేశ స్వాతంత్రం కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కమ్యూనిస్టులు పోరాడరని గుర్తు చేశారు కేవలం సిపిఐ కి మాత్రమే దేశంలో పొందేళ్ల పోరాట చరిత్ర ఉందన్నారు పేదల పక్షాన ఉండి బంజరు భూములు పంపిణీ ఇండ్ల స్థలాలు ఇల్లు రైతుల రుణమాఫీ ఉచిత కరెంటు తదితర సమస్యలపై ప్రజలను సమీకరించి కమ్యూనిస్టులు పోరాడితేనే పాలక ప్రభుత్వాలు అమలు చేసే అన్నారు గ్రామాల్లో సంక్షేమ పథకాలను స్థానిక సర్పంచి ఎంపీటీసీలను అడిగే స్థాయి నుంచి పోటీ చేసి ఎన్నికలు గలరు ద్వారా ఇచ్చే స్థాయికి ఎదగాలని త్వరలో రానున్న సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచిగాను వార్డు సభ్యులుగా పోటీ చేయాలని అందుకు సిద్ధం కావాలన్నారు దీనికోసం సిపిఐ లో చేరి పార్టీని బలపతం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ మండల మాజీ కార్యదర్శి శాంతన్న గ్రామ కార్యదర్శి బుచ్చన్న మోహన్ మౌలాలి పాల్గొన్నారు అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా బుచ్చన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ జడ్పీటీసీ,గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు శ్యామల,హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాఘవేంద్ర రెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరై,పూజా కార్యక్రమంలో పాల్గొని,వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా రెడ్డి,వెంకటేష్ నాయుడు,బీచుపల్లి,జాంపల్లి భరత్ సింహారెడ్డి,రాజు నాయుడు, రాయపురం వీరేష్,కృష్ణ రెడ్డి, కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుడు ధరూర్ రవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాట్టికోళ్ల రంజిత్



**గద్వాల మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని అనంత మొబైల్స్ నందు జోగులాంబ గద్వాల జిల్లా ఉద్యమకారుడు,కాంగ్రెస్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్,యువజన కాంగ్రెస్ గద్వాల తాలూకా జనరల్ సెక్రెటరీ ధరూర్ రవి జన్మదినం సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేసి,శాలువతో సన్మానించి,స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాట్టికోళ్ల రంజిత్. ఈ కార్యక్రమంలో చిరు,వెంకటేష్,గోనెగండ్ల జగదీష్,నరసింహ యాదవ్, మన్ దొడ్డి మధు,రాజు యాదవ్,నాగేంద్రబాబు, వెంకటేష్,వంశీ,కబీర్ దాస్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం -బండి వేణుగోపాల్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాయమాటలు చెప్పకుండా పేదోడి సొంతింటి కల ను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నాదని ఏ ఎం సి మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ అన్నారు.ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ 12 వ వార్డులో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ నెల 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన సామాన్య మానవుని సొంతింటి కల నెరవేర్చేందుకు నడుం బిగించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అంద జేసిందని అన్నారుమంజూరు పత్రాలు అందుకున్న ఇంటి లబ్ధిదారులను అవగాహనతో చైతన్య పరుస్తూ నారాయణపేట పట్టణంలోని బహార్ పేట్ లబ్ధిదారు కూనే అంబదాస్ ఇంటి భూమి పూజ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శివన్న సైన్యం సభ్యులు కుర్వ మనోజ్ ,మసి పవన్,గడ్డం వినోద్,దొడ్డి కార్తీక్,జరంగ్రాము ,అంజి. మరియు బహార్ పేట్ యువకమండలి మండలి పెద్దలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం ఆర్ఎన్ఆర్ రూ.2,290

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఆదివారం (ఆర్ఎన్ఆర్) ధాన్యం4,355 బస్తాలు రాగా,1010 ధాన్యం917బస్తాలు వచ్చినట్లు(ఆర్ఎన్ఆర్)సన్నరకం ధర క్వింటాకు గరిష్టంగా రూ. 2,290ధర లభించినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ. 1,511ధర లభించినట్లు,వరి దొడ్డరకం1010దాన్యం క్వింటాకు గరిష్టంగా రూ. 2,193ధర పలికినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ. 1,511ధర లభించినట్లు,మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## ఎట్టకేలకు వాకిటికి మంత్రి పదవి

**- పేట జిల్లా నుంచి మూడో మంత్రి శ్రీహరి**

**- సర్పంచ్ నుంచి మంత్రి వరకు**

**- మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎప్పుడు మంత్రి అవుతారోనాని ఎదురు చూసిన నారాయణపేట జిల్లా ప్రజల ఆశలు ఆదివారం నెరవేరాయి.అప్పుడా ఇప్పుడా అంటూ ఊరించిన మంత్రి పదవి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నీ ఎట్టకేలకు వరించింది.బిసి కోటలో ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన శ్రీహరిని తన మంత్రి వర్గంలో మంత్రిని చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ముదిరాజులకు బిసి సామాజిక వర్గానికి ఇచ్చిన హామీని నిలబెట్టు కావడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.అయితే వాకిటి శ్రీహరి నారాయణపేట జిల్లా నుంచి మూడో మంత్రి గా పదవి చేపట్టినట్లు అయింది.ఇదివరకు నారాయణపేట కు చెందిన రాంచందర్ రావు కల్యాణీ మొట్టమొదటి మంత్రి అయ్యారు.ఆతర్వాత ఎల్కో టి ఎల్లారెడ్డి రెండో మంత్రిగా పనిచేశారు.ప్రస్తుతం వాకిటి శ్రీహరి మూడో మంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు. అంతే కాకుండా ఈ ముగ్గురు మంత్రులు కూడా బిసి సామాజిక వర్గానికి చెందిన వారే కావడం విశేషం.అలాగే రాంచందర్ రావు కల్యాణీ,వై.ఎల్లారెడ్డి ఇద్దరు కూడా బిసి సంక్షేమ శాఖ మంత్రులుగా పని చేశారు.మరి వాకిటి శ్రీహరి కి ఏ శాఖ దక్కుతుందో వేచి చూడాలి

**సర్పంచ్ నుంచి మంత్రి వరకు వాకిటి ప్రస్థానం...**

చిన్ననాటి నుంచి నమ్మిన సిద్ధాంతం కోసం నిక్కచ్చిగా పని చేయడంతోనే వాకిటి శ్రీహరి మంత్రి కావడానికి కారణం అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.2001లో మక్తల్ మేజర్ పంచాయితీ సర్పంచ్. గా ఎన్నికై 5 ఏళ్లపాటు పంచాయి తీ అభివృద్ధిలో తన ముద్ర వేసుకుని 2006 వరకు సర్పంచ్ గా కొనసాగారు.అప్పుడే తన రాజకీయ పునాదులు బలంగా వేదుకున్నారు.2014లో మక్తల్ జడ్పీటిసి గా ఎన్నికై ఉమ్మడి జిల్లా జిల్లాపరిషత్ ఫ్లోర్ లీడర్ గా పనిచేశారు.2023 నుంచి తాను ఎమ్మెల్యేగా గెలిచే వరకు డిసిసి అధ్యక్షుడు గా కొనసాగారు. సాధారణ ఎన్నికల్లో ఊహించని విధంగా వాకిటి శ్రీహరి 17వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు.ఎమ్మెల్యేగా తొలిసారి గెలువగానే మంత్రి కావడం విశేషం.

**కుటుంబ సభ్యుల సంబరాలు :** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే నారాయణపేట జిల్లా కేంద్రంలో మంత్రి కుటుంబ సభ్యులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు జరిపి బాణాసంచా కాల్చారు.అలాగే సత్యనారాయణ స్వామి చౌరస్తాలో సంబరాలు జరిపి టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించారు.శ్రీహరిని మంత్రి వర్గంలో కి తీసుకున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమరాల్లో మంత్రిచిన్నమ్మలు,అక్కాచెల్లెళ్ళు,అన్నతమ్ములు,బావ బామమర్దులు,కోడళ్ళు అల్లుళ్ళు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువులను ఘనంగా సత్కరించిన విద్యార్థులు





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు భవనంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వివేకానంద విద్యానికేతన్ 2001 -2002 ఎస్ఎస్సి బ్యాచ్ 23 సంవత్సరాల తర్వాత ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యాబుద్ధులు చెప్పిన గురువులను పూలతో స్వాగతం పలికి శాలువలతో సన్మానించారు. చిన్నప్పుడు చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొన్నారు. వారు మాట్లాడుతూ స్థిరపడిన అంశాలగురుంచి మాట్లాడారు.చదువు నేర్పిన గురువులు కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య, సురేష్, నరసింహ, కొండన్న, శైలపతి, వెంకటేష్, ఆనంద్, రాఘవేంద్ర రెడ్డి, అనురాధ, గీత, సుధారాణి,ఆయమ్మ అరుణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్లో ను ప్రారంభించిన ఎమ్మెల్యే







**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని లింగం బాయ్ కాలనీ నందు మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు స్వగృహం నందు శ్రీ వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. శ్రీ వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. హాస్టల్ లో రూమ్స్ ను సౌకర్యాలను పరిశీలించిన ఎమ్మెల్యే హాస్టల్ ఓనర్ నరహరి శ్రీనివాసులు ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, జిల్లా సీనియర్ నేత జి. వేణుగోపాల, శేషం పల్లి నర్సింహులు, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి, రిజ్వాన్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు ఆలూరు రామయ్య శెట్టి, గోవిందు ధర్మ నాయుడు రామాంజనేయులు, గాంధీ వీరేష్, పరశురాముడు, ఎం.కె ప్రవీణ్, మోహన్ యాదవ్,మౌలాలి ప్రదీప్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి ప్రతిభ పురస్కారల ప్రదానోత్సవమునికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా లోనీ ప్రభుత్వ పాఠశాల చదివి,పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన వాల్మీకి విద్యార్థిని,విద్యార్థులకు గద్వాల పట్టణంలోని వాల్మీకి భవన్ లో వాల్మీకి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవార్డు ప్రదానోత్సవము కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, వాల్మీకి నాయకులతో కలిసి,విద్యార్థులకు ప్రతిభ పురస్కారల అందజేశారు. అనంతరం, బాసు శ్యామలను వాల్మీకి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జోగులాంబ గద్వాల్ జిల్లాలో వాల్మీకి బోయ కుటుంబాలకు చెందిన విద్యార్థినులు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో ప్రథమ,ద్వితీయ స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసే కార్యక్రమం నిర్వహించిన జిల్లా వాల్మీకి ఉద్యోగ సేవ సంఘం సభ్యులుకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజులు విద్యార్థి విద్యార్థినిలు బాగా చదువు కొని మంచి స్థాయిలో నిలవాలన్నారు. మారుమూల గ్రామాల నుండి ఆణిముత్యాలుగా రాబోయే రోజుల్లో మంచి స్థాయిలో రావాలని, మన జాతికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు వైన్డింగ్ రాములు,వాల్మీకి సీనియర్ నాయకులు అడ్వకేట్ మధుసూదన్ బాబు, బల్గేర శివారెడ్డి,వాల్మీకి జిల్లా అధ్యక్షులు చిన్నపాడు ఆంజనేయులు, ఆంజనేయులు,ఉపాధ్యాయులు రంగన్న,మేడికొండ ఈశ్వర్, ఎల్లస్వామి, వాల్మీకి నాయకులు మాజీ అధ్యక్షులు కోటేష్,జెన్కో ఇంజనీర్ రూపేష్,డి.శేఖర్ నాయుడు,గిరిబాబు,వేణుగోపాలు,మాజీ వాల్మీకి నాయకులు కృష్ణయ్య,మాజీ అధ్యక్షులు దేవదాస్,డాక్టర్ వరలక్ష్మి,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా,పూడూరు మండలం,మంచన్ పల్లి గ్రామానికి చెందిన మంగలి సురేష్(35),తన సడ్డకుడు హరికృష్ణ ఇద్దరు పని నిమిత్తం ఈనెల 6వ,తేదీన మండల పరిధిలోని గురుకుంట గ్రామానికి వచ్చి,తిరుగు ప్రయాణంలో మండల పరిధిలోని జంగమయ్యపల్లి గ్రామ శివారులో ఇద్దరు వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోగా సురేష్ తలకు బలమైన గాయాలు అయ్యాయి,హరికృష్ణ కు మూగ దెబ్బలు తగిలాయి ఇద్దరినీ మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా,అక్కడి వైద్యులు సురేష్ కు మెరుగైన చికిత్సకై హైదరాబాద్ తీసుకెళ్ళమన్నారు,సురేష్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు,సురేష్ భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జనార్ధన్ తెలిపారు.

## మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పుస్తకాల రాహుల్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం రాజభవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ సమక్షంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుస్తకాల రాహుల్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మక్తల్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షునిగా తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి అంచలంచలుగా ఎదుగుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర కేబినెట్ లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం గర్వించదగ్గ విషయమని రాహుల్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు, ఆయన వెంట యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు శాబుద్దీన్ ఉన్నారు.

## మంత్రి కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర క్యాబినెట్ లో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కి చోటు దక్కడంతో కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ సమక్షంలో నిర్వహించిన నూతన మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా మక్తల్ శాసనసభ్యులు శ్రీహరి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆనంతరం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నివాసంలో నూతన భాధ్యతలు చేపట్టిన మంత్రి ని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్వరాజ్, సీనియర్ నాయకులు పల్లె సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2001 లో సర్పంచ్ గా గెలుపొంది, ఆ తర్వాత జడ్పిటిసి, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా శ్రీహరి గెలుపొంది. ఆనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రజల ఆశీర్వాదాన్ని పొందుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా మంత్రి పనిచేస్తున్నారని వారు కొనియాడారు.

## గాలివాన బీభత్సం

### పిడుగుపాటుకు గురై రెండు కాడెద్దుల మృతి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** బిజినపల్లి మండలంలో ఆదివారం గాలివాన బీభత్సం సృష్టించింది సాయంత్రం 4 గంటల సమయంలో ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో గాలివాన రావడంతో చాలాచోట్ల చెట్లు విరిగిపడ్డాయి మండల పరిధిలోని హోటల్ గడ్డ సమీపంలో పిడుగుపాటుకు గురై రెండు కాడెద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి కొట్టాల గడ్డ గ్రామానికి చెందిన క్యామ శ్రీశైలం తన ఎద్దులను వ్యవసాయ పొలంలో చెట్టుకు కట్టేయడంతో ఒక్కసారిగా వాటిపై పిడుగు పడటంతో రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి వాటి విలువ దాదాపు రెండు లక్షల వరకు ఉంటుందని రైతు వాపోయాడు.

# కరాటే ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది

- ఆత్మరక్షణ మెలుకువలకై కరాటే నేర్చుకోవాలి
- సీనియర్ బ్లాక్ బెల్ట్ డాన్ గ్రాండ్ మాస్టర్ కే టి తిరుపతయ్య
- చదువుకుంటూనే కరాటే అభ్యాసం కొనసాగించాలి
- బ్లాక్ బెల్ట్ డాన్ -6 గ్రాండ్ మాస్టర్ రవి





**లింగాల, మేజర్ న్యూస్:** కరాటే విద్యార్థుల్లో,యువతలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని,కరాటే నేర్చుకుంటే ఆత్మరక్షణ మెలుకువలు తెలుస్తాయని సీనియర్ బ్లాక్ బెల్ట్ డాన్ గ్రాండ్ మాస్టర్ కేటీ తిరుపతయ్య అన్నారు.మండల కేంద్రమైన లింగాలలో బ్లాక్ బెల్ట్ మాష్టారు ముఖేష్ నిర్వహిస్తున్న కరాటే శిక్షణ శిబిరంలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ గుర్తింపు పొందిన నిహోన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ అకాడమీచే వారివారి స్థాయికి తగ్గట్లుగా కరాటే బెల్టులు, సర్టిఫికెట్స్ ఆదివారం అందజేశారు. సామాజిక కార్యకర్త డాక్టర్ నూకల శంకర్ బాబు సహకారంతో బ్లాక్ బెల్ట్ డాన్స్-6 గ్రాండ్ మాస్టర్ ,చీఫ్ ఇన్ స్ట్రక్టర్, సీనియర్ ఎగ్జామినర్, ఫౌండర్ ఏఆర్ స్పోర్ట్స్ మాస్టర్ అకాడమీ రవి పర్యవేక్షణలో కరాటే విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రతిభ కనబరుచుతూ మొదటి మూడు స్థానాలు నిలిచిన బాలికల విభాగంలో దీక్షితబాయి, సృజన, హర్షిత లకు అదేవిధంగా బాలుర విభాగంలో మేదాన్ష్, దీపక్ నందన్, దిలీప్ కుమార్ లకు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణకు ఎంతో అవసరమని అన్నారు.కరాటే సాధన చేయడం వల్ల విద్యార్థి నైపుణ్యాలు, జ్ఞానాన్ని వారి జీవన విధానం పనితీరు పట్టుదలను పెంచుతాయని అన్నారు.కరాటే బెల్ట్ ప్రధానం ఒక ప్రేరణగా పని చేస్తుందన్నారు.ఒక వ్యక్తిలో ధైర్యం, ఆత్మ విశ్వాసం, నమ్మకాన్ని పెంచుతుంది.కరాటే మానసిక, సామాజిక నైపుణ్యాలను మెరుగుపర్చగలవని తెలిపారు. బ్లాక్ బెల్ట్ డాన్-6 గ్రాండ్ మాస్టర్, చీఫ్ ఇన్ స్ట్రక్టర్, సీనియర్ ఎగ్జామినర్, ఫౌండర్ ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ రవి మాట్లాడుతూ కరాటే శిక్షణ పొందడం ద్వారా లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన ధైర్యాన్ని పొందవచ్చు. ఆత్మ విశ్వాసం,శరీర దారుఢ్యం పెరిగి భయాన్ని నిరాశను తగ్గిస్తుందని, సవాళ్లను ఎదుర్కోవడానికి కావాల్సిన ధైర్యాన్ని కరాటే పెంచుతుంది కరాటే విద్యను నేర్చుకోవడానికి విద్యార్థుల యువకులు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.తనని తాను రక్షించడానికి, ముఖ్యంగా మహిళలు తమను తాము రక్షించుకుని ధృడంగా మారడానికి కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ ఎంతో దోహదపడుతుంది. పోటీలలో పాల్గొనడం వల్ల క్రమశిక్షణ,పోటీతత్వం అలవర్చడంతో పాటు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి. కరాటేకు ప్రధానంగా కావాల్సినంది సహనమని అది అనుభవటతో వస్తుందన్నారు.ఎలాగైన నేర్చుకోవాలనే ఒక బలమైన సంకల్పంతో కరాటే శిక్షణ నిర్విరామంగా సాగించాలని సూచించారు. సహకారం అందించిన రాజమన్నమ్మ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ నూకల శంకర్ బాబు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా శిక్షణ ఇచ్చిన బ్లాక్ బెల్ట్ మాస్టర్ ముఖేష్, వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు కొత్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన వేణుగోపాలుడు...

- అట్టహాసంగా విగ్రహ పున ప్రతిష్టాపన
- హాజరైన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని యాదవ్ నగర్ లో చారిత్రక ఆలయంలో వేణుగోపాలస్వామి విగ్రహపున ప్రతిష్ట వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదివారం ఉదయం 7:48 నిమిషాలకు హంపి పీఠాధిపతి విద్యారణ్య స్వామి చేతులమీదుగా వేణుగోపాలస్వామి విగ్రహపున ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం గరుత్మంతుడు పూజ అనంతరం వేణుగోపాల స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజ నిర్వహించి ప్రతిష్ట చేశారు.కార్యక్రమంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ లలిత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీ పీఠాధిపతి మంత్రి వాకిట శ్రీహరి దంపతులకు శాలువా కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు.మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని సైతం శాలువా కప్పి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ధ్వజ స్తంభం ప్రతిష్టాపన స్థానికుల జేజేల మధ్య ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన వేణుగోపాలస్వామి విగ్రహపున ప్రతిష్టాపన మోహ వేడుకలు ఘనంగా ముగిశాయి.కార్యక్రమానికి బిజ్వార్ మఠాధిపతి ఆదిత్య పరాశ్రీస్వామి తదితరులు హాజరయ్యారు. స్థానిక నేతలు బాలకృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్, కోశాధికారి కట్టా సురేష్ గుప్తా, రఘు ప్రసన్నబట్, సెక్రటరీ కావలి శ్రీహరి, ఉపాధ్యక్షులు కావలి ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి వాసవి రాము, కర్ని గోపి, నాయకులు కోళ్ల వెంకటేష్, కావాలి తాయప్ప, ఏ రవికుమార్, మామిళ్ళ బుగ్గప్ప, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన.



కల్వకుర్తి మేజర్ న్యూస్. నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటిస్తున్నట్లు ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు రెవెన్యూ డివిజన్ పరిధిలోని చారగొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ ను అచ్చంపేట ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభిస్తారని తెలిపారు, 11 గంటలకు కల్వకుర్తి పట్టణంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్ లో కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా ఇంచార్జిలు తేజావత్ బెల్యా నాయక్, రాజశేఖర రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే అందజేస్తున్నట్లు తెలిపారు, అనంతరం రెండు గంటలకు సికెఆర్ ఫంక్షన్ హాల్లో కల్వకుర్తి వెల్దండ, చారగొండ, మండలాల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం ఉంటుందని పేర్కొన్నారు, అనంతరం మండల బ్లాక్, పట్టణ నూతన అధ్యక్షుల నియామకాల స్వీకరణ ప్రక్రియ తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు, కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు ఎంపీ డాక్టర్ మల్లు రవి, డిసిసి అధ్యక్షులు డాక్టర్ ఎమ్మెల్యే వంశీకృష్ణ, జిల్లా ఇంచార్జిలు బెల్యా నాయక్, రాజశేఖర్ రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు, ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపేనా నీరటి నర్సింహా నాయుడు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ముదిరాజులను గుర్తించి వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి ఇచ్చి నందుకు ముదిరాజ్ కుల బందుల తరూపున నీరటి నర్సింహు నాయుడు ముఖ్యమంత్రి యేనమాల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కుల దైవం గంగమ్మకు ప్రతేక పూజలు చేసి ఊరేగింపుగా వెళ్లి బాణాసంచ కాల్చి మిఠాయిలు పంచుకున్నారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు నీరటి నరసింహనాయుడు ముదిరాజ్, సాయిబాబా, వీర రామచంద్రయ్య, నేరటి నారాయణ , గువలిపల్లి పల్లి బాలస్వామి, వెంకట రాములు, సంద బాలస్వామి నీరటి శివకుమార్, ములింటి రామచంద్ర, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత కృషి సంకల్ప అభిమాన ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలపై అవగాహన కార్యక్రమం



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దగూడం గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభిమన్ ఆధ్వర్యంలో రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వికసిత కృషి సంకల్ప అభిమన్ అనేది ఖరీఫ్ పంటల ముందస్తు సాగు మరియు దాని మెరుగైన రకాలు, అలాగే నేల ఆరోగ్య నిర్వహణ మరియు అన్ని అంశాలపై దృష్టి సారించే 15 రోజుల క్యాంపింగ్ జాతియ నునే గింజల పరిశోధన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ దివ్య మట్లాడుతూ పంట వైవిధ్యతను ప్రోత్సహించారు. నూనె గింజలు ప్రాముఖ్యత మరియు అముదంలో మెరుగైన హైబ్రిడ్‌ల గురించి, నువుల పంట రకాల గురించి మాట్లాడారు మరియు అధిక రాబడి కోసం రైతులను దాని వైపు వెల్లవచు అని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ భవానీ, మదనాపురం విస్తరణ నిపుణురాలు, మాట్లాడుతూ రైతులకు ప్రధాన పంటలైన వరి రకాలు మరియు విత్తడానికి సరైన సమయం, విత్తన శుద్ధి యొక్క ప్రాముఖ్యత , ప్రధానంగా వేరుశనగ పై దృష్టి సారించి అందుబాటులో ఉన్న రకాల పై రైతులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి కవిత, రైతులు పాల్గొన్నారు.

## స్వేరో జిల్లా అధ్యక్షుడిగా లీడర్ శ్రీను



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** స్వేరోస్ జిల్లా అధ్యక్షుడిగా జడ్చర్ల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన లీడర్ శ్రీను నీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అనేక సమస్యల పై చర్చించారు. అనంతరం గత 8సంవత్సరాలుగా మండలాలలో నియోజకవర్గంలో జిల్లా స్థాయిలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి స్వేరో బలోపేతానికి కృషి చేయడంతో పాటు పేద విద్యార్థులను గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష రాయించి వారికి సీట్లు వచ్చేలా కృషి చేసిన లీడర్ శ్రీను నీ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కష్టపడే వారికి గుర్తింపు కచ్చితంగా ఉంటుందని బోడ వెంకటేష్ అన్నారు. లీడర్ శ్రీను మాట్లాడుతూ స్వేరో నెట్వర్క్ బలోపేతానికి కృషి చేస్తానని పేద విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చదువుపై అవగాహన కలిగించి ఉన్నత చదువులు చదివే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నాగరాజు, ఉపాధ్యక్షుడు పవన్ కుమార్, ట్రెజరర్ కేశవులు గా, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వై నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడిలో మెరుగైన విద్య

**- ప్రధానోపాధ్యాయులు డీ.శేఖర్**





**కృష్ణ మేజర్ న్యూస్ :** సర్కార్ బడిలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ. శేఖర్ తెలిపారు. ఆదివారం మండలంలోని ముడుమాల్ లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పురవీధుల్లో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సర్కార్ బడిలో నాణ్యమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డిజిటల్ తరగతుల ద్వారా, విద్య బోధన జరుగుతుందని పేర్కొన్నారు. ఆనంతరం ప్రభుత్వ బడి బలోపేతానికి అనేక సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వం అనేక మౌలిక వసతులు కల్పించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నూతన విద్యా ప్రమాణాలతో విద్యను అందిస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,రెండు జతల యూనిఫాం అందించి,క్రీడలకు అనువైన విశాలమైన గ్రౌండ్ కలదని పేర్కొన్నారు. మీ పిల్లల భవిష్యత్ మాది అంటు వారి తల్లిదండ్రులకు హామీ ఇచ్చి, ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలకు మీ పిల్లలను పంపించాలని అవగాహన కల్పించారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు సర్కార్ బడిలోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ. శేఖర్, ఉపాధ్యాయులు భారతి,రవి కుమార్, సర్విస్ పర్సన్ సోఫీ, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నాయకుల అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి జిల్లా కార్యదర్శి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శీను నాయక్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల గిరిజన నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన బీజేపీ జిల్లా కార్యదర్శి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ ఇస్లావత్ శ్రీను నాయక్ .ఉదయం ఉప్పునుంతల మండలంలో భారతీయ జనతా పార్టీకి చెందిన పలువురు గిరిజన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండా, ప్రజాస్వామ్య విరుద్ధంగా తమ నాయకులను అక్రమంగా నిర్బంధించడం ప్రభుత్వ దుర్మార్గపు చర్యలకు నిదర్శనమని బీజేపీ ఉప్పునుంతల మండల శాఖ ఆరోపించింది. మా గిరిజన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అత్యంత అప్రజాస్వామికం. ఇది ప్రభుత్వ నిరంకుశ పోకడలను స్పష్టం చేస్తోంది.శాంతియుతంగా తమ కార్యకలాపాలను నిర్వహించుకుంటున్న మా నాయకులను నిర్బంధించడం ద్వారా ప్రభుత్వం గిరిజన గొంతును అణచివేయాలని చూస్తోంది. ఇది మా హక్కులను కాలరాయడమే.” అని ఆయన అన్నారు. అరెస్టు చేసిన నాయకులలో ఐస్లావత్ సురేష్, దేవేందర్, తులసిరాం, శివ, ఉన్నారని బీజేపీ వర్గాలు తెలిపాయి. ఈ అరెస్టులకు గల కారణాలపై పోలీసులు ఎటువంటి స్పష్టత ఇవ్వలేదని, కేవలం శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో రాజకీయ ప్రేరేపిత అరెస్టులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించింది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని, అక్రమ అరెస్టులతో బీజేపీని లేదా గిరిజన సమాజాన్ని భయపెట్టలేరని అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

## ఆపరేషన్ కగారును నిలిపివేయాలంటూ సిపిఐ డిమాండ్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఆపరేషన్ కగారును నిలిపి వేయాలంటూ సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ భవన్ లో ఆదివారం సిపిఐ నియోజకవర్గ సమితి కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అడ్వకేట్ రాజేందర్, బారు అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ మస్తాన్, యురేనియం జేఏసీ కన్వీనర్ కె. నాసరయ్య, కే.ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో తన పిల్లలను తానే చంపుకోవడం రాజ్యాంగానికి విరుద్ధం అని మావోయిస్టు పార్టీ పట్ల భిన్నాభిప్రాయం ఉండొచ్చు కానీ రాజ్యాంగ ఆదర్శాలను కేంద్ర ప్రభుత్వం పాటించకపోవడం రాజ్యాంగాన్ని అపహస్యం చేయడమే అని అన్నారు. మావోయిస్టు పార్టీ ప్రభుత్వ బలగాల మధ్య అమాయక ఆదివాసీల దైనందిన జీవితం ఆగమ్య గోచరంగా మారుతుందని ఒకవైపు మావోయిస్టు పార్టీ స్వచ్ఛంద కాల్పుల విరమణ ప్రకటించింది దానికి బదులుగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మధ్యవర్తుల ద్వారా ప్రజల సమస్యలపై శాంతి చర్చలు జరపాలి. మధ్య భారత దేశంలో నిక్షిప్తమైన సహజ వనరులను ఆదాని అంబానీ లాంటి గుజరాత్ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించడం కోసమే ఈ మారనకాండ సాగిస్తున్నారు. చతిస్గడ్ రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము ఖనిజ సంపద తవ్వకాల కోసము అదాని, వేదాంత, ఎస్సార్ లాంటి బహుళ జాతి కంపెనీలతో 230 ఎం ఓ యు లు కుదుర్చుకున్నారని,ఈ ఒప్పందాల కాలపరిమితి 2026 నాటికి ముగింపు దశకు వచ్చిందని అందులో భాగంగానే ఈ పెట్టుబడిదారుల వత్తిడితో మధ్య భారతంలోని ఆదివాసీల పైన వారికి మద్దతుగా ఉన్న మావోయిస్టు పార్టీ పైన హత్యాకాండ కొనసాగిస్తుంది వెంటనే ఈ ఆపరేషన్ కగారును నిలిపివేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ డివిజన్ నాయకులు ఎస్ టీపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ అంబయ్య, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి బాలయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిష్టయ్య, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి శ్రీశైలం,బీసీ సంఘం నాయకులు నల్లమల్ల యాదయ్య, బిఎస్పి పార్టీ నాయకులు కృపానందం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. తల్లి,కొడుకు అక్కడికక్కడే మృతి





నవాబుపేట్ మేజర్ న్యూస్: ఘోర రోడ్డు ప్రమాదంలో తల్లి,కొడుకు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దేపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మరికంటి యాదగిరి(22),తన తల్లి మరికంటి లక్ష్మమ్మ(50) ఇద్దరు కొందుర్గులో తమ బంధువుల పెళ్లికి హాజరై తిరిగి వస్తుండగా మండల పరిధిలోని దేపల్లి గేట్ సమీపంలో రంగారెడ్డి జిల్లా, జిల్లేడుచౌదరిగూడెం మండలం, కాసులబాద్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల శ్రీకాంత్(23)అనే వ్యక్తి ట్రాక్టర్ ను అతివేగంగా,అజాగ్రత్త నడుపుతూ యాదగిరి,లక్ష్మమ్మల పల్సర్ బైక్ ను ఢీకొట్టగా తల్లి,కొడుకు అక్కడికక్కడే మృతి చెందినట్లు, యాదగిరి తండ్రి,లక్ష్మమ్మ భర్త మరికంటి వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## బీఎస్పీ మండల అధ్యక్షునిగా సూర్య నాయక్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షునిగా జాటావత్ సూర్య నాయక్ నియమకమైనట్లు బిఎస్పీ జిల్లా అధ్యక్షులు దారా రామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో బీఎస్పీ కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షునిగా జాటావత్ సూర్య నాయక్,మండల ప్రధాన కార్యదర్శి హన్మంతును నియమిస్తూ నియామక పత్రాలను జిల్లా అధ్యక్షులు దారా రామచంద్రయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది బహుజన రాజ్యమేనని,బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేస్తున్నామని,అందులో భాగంగానే మండల కమిటీలు, సెక్టార్ కమిటీలు,గ్రామ కమిటీలు నియమిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్,బీఎస్పీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆవు దూడ పై చిరుత దాడి చేసినట్టు రైతు





**ధరూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం కొత్తపాలెం గ్రామ సమీపంలో శనివారం రాత్రి ఆవు దూడపై విచక్షణ రహితంగా దాడి చేసి చంపిన చిరుత దాడిలో చనిపోయినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్న రైతు రమేష్ దుడని కట్టేసి రాత్రి ఇంటికి వచ్చాడు ఉదయం వెళ్లే చూడగా దూడ కనిపించలేదు పరిసర ప్రాంతంలో వెతుకగా ఓ గుట్ట వద్ద మృత్యువాత పడిన దూడను గుర్తించాడు విషయాన్ని గ్రామస్తులకు తెలియజేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు అటవీ , రెవిన్యూ అధికారుల రాకతో పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

## బిజెపి మండల కమిటీ అధ్యక్షురాలిగా కాట్రాజ్ జ్యోతి.




అచ్చంపేట మేజర్ న్యూస్. : అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో బిజెపి మండల కమిటీనీ మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి ని అనుకున్నారు ఈ సందర్భంగా నూతన మండల బిజెపి అధ్యక్షురాలుగా ఎన్నికైన జ్యోతి మాట్లాడుతూ వివిధ విభాగాలకు పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే వారికి ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల వారికి కమిటీలో చోటు కల్పించినట్లు వెల్లడించారు. నూతన కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలో బిజెపిని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండల ప్రభారీ మొక్తల రేణయ్యా, మాజీ మండల అధ్యక్షులు వరీకుప్పల ఆంజనేయులు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అఖిల్ రెడ్డి, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి మండల కార్యవర్గాన్ని ప్రకటించిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు

**లింగాల,మేజర్ న్యూస్ :** కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతి కార్యకర్త త్రికరణశుద్ధిగా పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, లింగాల మండల ఇన్చార్జి రమేష్ రావు అన్నారు. ఆదివారం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వేముల నరేందర్ రావు, లింగాల మండల అధ్యక్షులు గువ్వని నవీన్ ఆధ్వర్యంలో లింగాల బిజెపి మండల పార్టీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షులుగా శేఖర్, ఇల్లెందుల శ్రీనివాసులు, బాల గురవయ్య, శివకుమార్ ప్రధాన కార్యదర్శులుగా సైదులు, శ్రీనివాసులు, కార్యదర్శులుగా కృష్ణయ్య, ప్రమీల, ప్రసాద్ ,జానకమ్మ, కోశాధికారిగా సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా మాధవి, నాగరాజు , మహేష్ ,అశోక్, గౌతం, వెంకటయ్య, దివాకర్, బాలస్వామి, మహేష్, వెంకటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బిజెపి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. బిజెపి తోనే సుపరిపాలన సాధ్యమని అందుకే బిజెపిని ముచ్చటగా మూడోసారి దేశ ప్రజలు గెలిపించాలని అన్నారు. ప్రజా క్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన పథకాలను ప్రజల చెంతకు చేర్చి బిజెపి పటిష్టతకు పాటుపడాలన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి గెలుపె ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.

## మండలంలో బాణాసంచాలు కాల్చిన కాంగ్రెస్ శ్రేణులు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రం లో ఆదివారం రోజు మంత్రి వర్గ విస్తరణలో భాగంగా ముగ్గురుకి కేబినెట్ లో మంత్రి పదవులు దక్కడంతో శ్రీ రంగాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి గోవింద్ ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళితులకు న్యాయం జరిగిందని, ముగ్గురు మంత్రులలో ఒకరిని మాల, ఒకరికి మాదిగ మరొకరికి ముదిరాజ్ లకు మంత్రి పదవులు దక్కాయని, అందులో భాగంగా మక్తల్ ఎమ్మెల్యే ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి కి అరుదైన గౌరవం దక్కిందని, 2014 నుండి 2018 వరకు మక్తల్ జడ్పీటీసీ గా పనిచేశారని, ఉమ్మడి పాలమూరు జిల్లా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా కూడా పని చేశారని, ఎమ్మెల్యే గా గెలిచే వరకు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా పని చేశారని, 2023 లో ఎమ్మెల్యే గా గెలిచిన వాకిటి శ్రీ హరి మంచి పదవ రావడం చాలా సంతోషకరమైన విషయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ పట్టణ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, కంబాలాపూర్ ఎంపిటిసి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, మరియు శ్రీరంగాపూర్ మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా..సమస్యలు పరిష్కరిస్తా

**ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించేంతవరకు, తాత్కాలిక అనువైన భవనాన్ని ఏర్పాటుకు హామీ.**

**జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలి.**

**జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి..**

**జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందన.**






**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలోని జర్నలిస్టులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. ఆదివారం దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనాని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు లు ఎమ్మెల్యే దృష్టికి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరిస్తూ, జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ మాట్లాడారు.. గతంలో జరిగిన పొరపాట్లు జరగకుండా జర్నలిస్టులకు ప్లాట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడంలో జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. జర్నలిస్టుల సంఘాలు ఎన్ని ఉన్నా జర్నలిస్టులు అందరూ ఒకే తాటిపై ఐక్యతతో ఉండాలని సూచించారు. ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించేంతవరకు తాత్కాలికంగా అనువైన భవనాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు జీవిత బీమా పాలసీ చాలా అవసరమని, పోస్ట్ ఆఫీస్ లో తన సొంత డబ్బులతో జీవిత బీమా పాలసీ చేయిస్తానని అన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వా దృష్టికి తీసుకురావాలని, ప్రజా సమస్యలపై ఉన్నది ఉన్నట్లు వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టుల పిల్లలకు వీలైనంతవరకు ఉచితంగా లేదా 60 శాతం రాయితీతో ప్రైవేట్ పాఠశాలలో చదివే విధంగా సహకార అందిస్తానని తెలిపారు. అనంతరం జర్నలిస్టులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి

# ఇందిరమ్మ ఇళ్లను అందిస్తాం...

### డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి





**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 08):** కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం కులకచర్ల మండల కేంద్రంలోని అంగడి బజార్ లో మంగలి సుజాత, లింగంగారి పద్మ ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటి నిర్మాణాల కోసం ముగ్గు వేసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని అన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కడుమూరి బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చెల్లిమిళ్ల ఆనందం, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ మంగలి బిచ్చయ్య, టీ గోపాల్, సి గోపాల్, శివప్రసాద్, కేశవులు, అక్బర్, చోటు, తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మారుతి కిరణ్ బూనేటీ



**దోమ, మేజర్న్యూస్ (జూన్ 08):**
దోమ మండలపరిధిలోని గుండాల్ గ్రామానికి చెందిన బోయిని చెన్నయ్య , తమ్ముని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి. ఈ కార్యక్రమంలోబిజెపి వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు ,జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్ బిజెపి సీనియర్ నాయకులు మంచంపల్లి నర్సింలు, బాలు, బిజెపి యువ నాయకులు ప్రకాష్ , ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన చేల్లాపూర్ ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్

**దౌల్తాబాద్ మేజర్ న్యూస్**
మండలం లోని చెల్లాపూర్ గ్రామం లో ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ గత నెల రోజుల నుండి కొనసాగింది. చివరికి కొడంగల్ జట్టు ఫైనల్ లో గెలుపొందరు.రన్నర్ గా మెదక్ తండా విన్నర్ జట్టు కు కొడంగల్ టీం కు 30000.వెయ్యిలు తో పాటు స్టీల్ కప్పు అందజేశారు.రన్నర్ జట్టు మెదక్ తండా కు కోట్ల హన్మంత్ ముదిరాజ్ సొంత డబ్బులు 20000 వెయ్యిల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల దృఢంగా శారీరకంగా ఉంటారన్నారు.అదేవిదంగా ఆరోగ్యాంగా ఉంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ మాజీజడ్పీటీసీ పకిరప్ప ఏబీఎన్ రీపోటర్ హన్మంతు.డి రాజప్ప.యు నర్సింలు.కె నర్సింలు. యు.జగదీష్. మేనేజ్ మెంట్ శ్యామ్ సుందర్.చిన్న. కె మహిపాల్ రఘు. సుంకరి శ్రీనివాస్. సి మహిపాల్.డి వెంకట్. ఆర్గనైజర్స్



సంతోష్. డి రవి. జి పకిరప్ప. కె మహేష్. కె రవి. కె రాము. రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన మహిళా నాయకురాలు



**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 8):** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకురాలు నర్మదా కిష్టప్ప మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఆమె పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొడంగల్ నియోజకవర్గం లో పార్టీ బలోపేతంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు ఆమె తెలిపారు.

## ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శిగా చెల్లక శ్రీధర్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జూన్, 08):** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా చెల్లక శ్రీధర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి నియామక పత్రం జారీ చేయగా ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి ఇంచార్జి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. పార్టీ పటిష్టతకు చేస్తున్న కృషిని గుర్తించి ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన పదవిని సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెల్లక శ్రీధర్ పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,మాజీ జడ్పీటీసీ



**యాలాల మేజర్ న్యూస్ :(జూన్ 08)** మండల కేంద్రంలోని హాస్టల్ వార్డెన్ వీరానందం కుమారుడు శ్రీనాథ్ వివాహం తాండూర్ లోని వినాయక కన్వెన్షన్‌లో జరిగింది.ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించిన యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,తిమ్మాయిపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జర్నలిస్టు విశ్వసాయి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 8)** :జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి అమ్మవారి మొక్కు తీర్చుకోవడానికి మేడ్చల్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ విశ్వసాయి టీజీ 08 జడ్ 0014 అనే నంబర్ గల మేడ్చల్ పట్టణం నుంచి సికింద్రాబాద్ వెళ్లే బస్సులో వెళ్తున్న సమయంలో మేడ్చల్ పట్టణానికి చెందిన వ్యక్తికి సంబంధించిన సుమారు రూ.20వేలు విలువ గల మొబైల్ ఫోన్ బస్సులో దొరకడంతో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మేడ్చల్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి సమాచారం ఇవ్వడంతో మేడ్చల్ పోలీసుల సహకారంతో మొబైల్ ఫోన్ యజమానిని పిలిచి సదరు వ్యక్తికి ఫోన్ ఏఎస్ఐ సమక్షంలో మొబైల్ ఫోన్ అందజేశారు.

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటన

**- జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో మంగళవారం 10వ తేదీన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిటీ సభ్యులతో కలిసి పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటన లో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11:00 గంటలకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితుల సమస్యల పరిష్కారంతో పాటు భూ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు తీరుపై చర్చించేందుకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరై తమ సమస్యల పట్ల కమిషన్ కు వినతి పత్రాలను సమర్పించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ పూజ కార్యక్రమంలో హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్ బి.యస్.కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని లింగం బాయ్ కాలనీ నందు మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు స్వగృహం నందు శ్రీ వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ పూజ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బి.యస్.కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరహరి బ్రదర్స్ బి.యస్.కేశవ్ కీ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగిరెడ్డి, నరహరి బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోజ్ తదితరులు ఉన్నారు.

## నేడు గవర్నర్ ను కలవనున్న శివ కుమార్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత, స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ కు భారత ప్రభుత్వం ప్రకటించిన నేషనల్ యూత్ అవార్డు ను అభినందిస్తూ శివ కుమార్ ను హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో గవర్నర్ కార్యాలయం కు ప్రత్యేకంగా నేడు ఆహ్వానించారు, శివ కుమార్ చేస్తున్న సేవ కార్యక్రమాల గురించి రానున్న రోజుల్లో యువత సమాజాభివృద్ధి కోసం ఎలాంటి కృషి చేయాలనే విషయాల గురించి చర్చించడానికి గవర్నర్ కార్యాలయం నుంచి ఆహ్వానం అందిందని శివ కుమార్ తెలిపారు.

## గోపాల్ పేట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడుగా తిరుపతిరెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా పి తిరుపతిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా పర్వతాలు బి రేణుక పి రాములు భాగ్యశ్రీలను ఎన్నుకోగా మండల ప్రధాన కార్యదర్శిగా వామన్ గాడు శివకుమార్ కార్యదర్శిగా డి నారాయణ కృష్ణ కేశవులు దామోదర్ ట్రెజరర్ గా అనురాగం కమిటీ సభ్యులు పల్లె మహేష్ ఎల్ శివ బలిజ లింగం నాగేశ్వర్ రెడ్డి అరవింద్ రెడ్డి చంద్రశేఖర్ గౌడ్ శ్రీశైలం సురేష్ రెడ్డి ప్రవీణ్ రావు రాఘవేందర్ గణేష్ మహేష్ అనిల్ యాదగిరి శెట్టి వెంకటేష్ ఆదిత్య కురుమూర్తి రాజేష్ ఆంజనేయులు శివరాములు రాము బాల నాగేష్ ప్రవీణ్ గౌడ్ పరశురాం సతీష్ మహేష్ ఆంజనేయులు ఎరుకలి శివ బంగారయ్య మల్లికార్జున్ వెంకటమ్మ చంద్రశేఖర్ అంజి తదితరులు.

## నేడు హిందూ సామ్రాజ్య దినోత్సవ సభ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** హిందూ చక్రవర్తి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం చేసిన రోజు సందర్భంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రతి ఏటా జరుపుకుంతున్నట్లే ఈ నెల 9న హిందూ సామ్రాజ్య దినోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు నగర ఆర్ ఎస్ ఎస్ కార్యవాహ చంద్రకాంత్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.సాయంత్రం 6 గంటలకు పళ్ల శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభకు ముఖ్య వక్తగా విభాగ సహకార్యవాహ బోగం సత్యనారాయణ మూర్తి పాల్గొని సందేశం ఇస్తారని తెలిపారు.ఇవికార్యక్రమానికి హిందూ బంధువులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వాకిటి శ్రీహరికి మంత్రి పదవి పై హర్షం వ్యక్తం చేసిన బీసీ సమాజ్.



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మక్తల్ శాసనసభ్యుడు వాకిటి శ్రీహరికి రాష్ట్ర మంత్రిగా అవకాశం కల్పించడం పట్ల బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశాడు. తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ముదిరాజ్ ఎమ్మెల్యేగా ఉన్న బీసీ బిడ్డ వాకిటి శ్రీహరిని గుర్తించి మంత్రి పదవి ఇవ్వడంపై కాంగ్రెస్ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాహుల్ గాంధీ ఆలోచన మేరకు బీసీలకు ప్రాతినిధ్యం దక్కడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఇంకా ఖాళీగా ఉన్న మూడు మంత్రి పదవులలో కనీసం రెండు స్థానాలు ఎంబీసీలకు కేటాయించి గతంలో కాంగ్రెస్ పార్టీ బసవరాజు సారయ్య, నరసప్ప లాంటి ఎంబిసి లకు సరియైన గుర్తింపు అప్పట్లోనే ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మంత్రిమండలిలో సముచిత స్థానం కల్పించి బీసీల పక్షపాతిగా నిలవాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని బడి ఈడు పిల్లలను బడుల్లో చేర్పించాలని ఆదివారం ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బాటిబాటలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పంట పొలాలకి వెళ్ళి ప్రభుత్వ బడుల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యను, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వివరించి మీ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతున్న ప్రభుత్వ బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతల ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్ పొలాలకి వెళ్ళి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఉదయం 8 గం.లకు ఉప్పునుంతల మండల కేంద్రంలో బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతల ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్యను అందించడం, 5వ తరగతి గురుకుల ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులు, కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు, స్పోకెన్ ఇంగ్లీష్, భోధనోపకరణాలతో అర్థవంతమైన కృత్యాధార భోధన, ఎఫ్ ఎల్ ఎన్ విధానంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం, ఏఐ ఆధారంగా విద్యాబోధన, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుంది కాబట్టి మీ పిల్లలు అందరినీ మన ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరడం జరిగింది. ఈ రోజు 15 మంది విద్యార్థులు పాఠశాలలో చేరడం జరిగిందని .అనంతరం గాజుల వెంకటేష్ సమీప పంట పొలాలకు వెళ్లి అక్కడ పనిచేస్తున్న తల్లిదండ్రులతో మాట్లాడి మా బాబు రాహుల్ ఈ బడిలోనే చదువుతున్నాడని, మీ పిల్లలను కూడా మన బడిలో చేర్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చందన, సంగీత, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనంసాక్షి ఎడిటర్ రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

- ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి,ప్రధాన కార్యదర్శి సాయిలు సాగర్ డిమాండ్

**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** జోగులంబా జిల్లా రాజోలు మండలం పెద్దధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అక్కడి 12 గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేయగా, ఇరువర్గాల మధ్య జరిగిన ఘటనతో ఎలాంటి సంబంధం లేని జనంసాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సాయిలు సాగర్ లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ పర్యావరణానికి, జల కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న పోరాటానికి జనంసాక్షి పత్రిక కవరేజీ ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన తప్పుడు పిర్యాదు తో స్థానిక పోలీసులు కక్ష పూరితంగా హైదరాబాద్ లో ఉన్న జనంసాక్షి ఎడిటర్ పై అక్రమంగా కేసును బనాయించడం సరైంది కాదని,ఇది ముమ్మాటికీ ప్రశ్నించే వారి గొంతు నొక్కడమేనని మండిపడ్డారు.రహెమాన్ పై పెట్టిన కేసును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపించి జనంసాక్షి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే జీఎంఆర్



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికి తప్పకుండా అందిస్తామని ఎంఎల్ఏ జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం అడ్డాకుల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాలలో పాల్గొని లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందజేసిన సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350